అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

కార్పొరేషన్, జనవరి 16: నగరంలో అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ అధికారులను ఆదేశించారు. గురువారం 27డివిజన్‌లో ఆమె పర్యటించి, అభివృద్ధి పనులను పరిశీలించి మాట్లాడారు. 20వ డివిజన్‌లో చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. అభివృద్ధి పనులు చేసేందుకు ప్రపోజల్ ఉన్న వాటికి ఎస్టిమేట్ చేసి సమర్పించాలన్నారు. పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు డివిజన్‌లోని ఓపెన్ డ్రైనేజీల్లో సిల్టును తొలగించాలన్నారు. డివిజన్‌లో ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ చేయడంతోపాటు తడి, పొడి చెత్త సెక్రిగేషన్ తప్పకుండా చేసేలా అధికారులు, సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. ఇక్కడ డీఈ వెంకటేశ్వర్లు, ఓం ప్రకాశ్, ఎస్ఐలు, జవాన్లు, తదితరులు ఉన్నారు.

సర్వే పూర్తి చేయాలి

నగరవ్యాప్తంగా రేషన్ కార్డుల సర్వేను రేపటిలోగా పూర్తి చేయాలని నగర కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. కరీంనగర్ నగర పాలక సంస్థ సమావేశ మందిరంలో గురువారం వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన నిబంధనల ప్రకారం రేషన్ కార్డుల ఎంక్వయిరీని రేపటిలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. నగరపాలక సంస్థ పరిధిలో మొత్తం 3,840 కొత్త రేషన్ కార్డుల జాబితాలో 2140 లబ్ధిదారుల ఫీల్డ్ లెవల్ ఎంక్వైరీ పూర్తి చేశామన్నారు. మిగతా 1,700 లబ్ధిదారుల జాబితా లిస్టును పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పెండింగ్ లేకుండా శనివారం వరకు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ వేణుమాధవ్, డీఈ ఓం ప్రకాశ్, లచ్చిరెడ్డి, వెంకటేశ్వర్లు, ఆర్వో సునీల్, తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాల బారి నుంచి కాపాడాలి

రాంనగర్, జనవరి 16: మత్తు పదార్థాల బారిన పడకుండా విద్యార్థులను కాపాడాలని ఎక్సైజ్, పోలీస్ అధికారులకు కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. మాదకద్రవ్యాల నిర్మూలనపై ఎక్సైజ్, పోలీస్ సహా వివిధశాఖల అధికారులతో గురువారం వర్చువల్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులు సమన్వయంతో కళాశాలలు, వివిధ వసతి గృహాలను సందర్శించాలన్నారు. అక్కడ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి విద్యార్థులు పెడదోవ పట్టకుండా చూడాలన్నారు. డ్రగ్స్, గంజాయి వాడకాన్ని నిరోధించాలని సూచించారు. ఎక్కడైనా, ఎవరైనా డ్రగ్స్ వినియోగించినట్లు తేలితే వారికి డీ అడిక్షన్ సెంటర్‌లో కౌన్సెలింగ్ ఇప్పించాలన్నారు. ప్రిన్సిపాల్స్, ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల ప్రవర్తనను పరిశీలించాలని సూచించారు. ఏవైనా అనుమానాలు ఉంటే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. సమావేశంలో ఆర్డీవోలు మహేశ్వర్, రమేశ్, ఎక్సైజ్ జిల్లా సూపరింటెండెంట్ శ్రీనివాస్, డీఈవో జనార్దన్, వ్యవసాయ అధికారి విజయ భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

మానకొండూర్ రూరల్, జనవరి 16: మండల కేంద్రానికి చెందిన కోండ్ర కళ్యాణ్–ప్రహర్ష దంపతులు మృతి చెందగా, వీరి కొడుకు అయాన్స్, కూతురు ఆధ్యశ్రీ అనాథలయ్యారు. ఇద్దరు చిన్నారుల పేరిట ₹25 వేల చొప్పున జనరంజని డిపాజిట్లను జిల్లా కరీంనగర్ కోఆపరేటివ్ బ్యాంక్‌లో తహసీల్దార్ బండి రాజేశ్వరి జమచేసి, సంబంధిత పత్రాలను గురువారం తహసీల్ ఆఫీస్‌లో చిన్నారుల నానమ్మ భాగ్యమ్మ, తాత లక్ష్మయ్యకు అందజేశారు. ఇక్కడ నయాబ్ తహసీల్దార్లు సమ్మయ్య, రాకేశ్ ఉన్నారు.

చొప్పదండి, జనవరి 16: పట్టణంలో నివాసం ఉంటున్న నిరుపేద జాగీరు రాజయ్య(70) అనారోగ్యంతో మృతి చెందగా, అంత్యక్రియలకు రామకృష్ణ సేవాసమితి సభ్యులు రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. రామకృష్ణ సేవాసమితి సభ్యులను సంప్రదించగా, దాత బొల్లం ప్రవీణ్ (ప్రభుత్వ టీచర్) స్పందించి సాయం చేశారు. ఇక్కడ అధ్యక్షుడు కొక్కుల కనకయ్య, కార్యదర్శి గంగారం, కృష్ణ ఉన్నారు.

గంగాధర, జనవరి 16: నారాయణపూర్ గ్రామానికి చెందిన పరుపుదాల్ల కొమురవ్వ, లక్ష్మీదేవిపల్లికి చెందిన దాసరి రమ్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. గురువారం తూడి లచ్చయ్య బాధిత కుటుంబాలను పరామర్శించి చికిత్స కోసం ₹10వేలు అందజేశారు. ఇక్కడ మాజీ సర్పంచులు ఎండీ నజీర్, మడ్లపెల్లి గంగాధర్, నేతలు నల్ల నరోత్తంరెడ్డి, గర్వందుల పరశురామములు, టీవీల్ యూత్ సభ్యులు కోల అజయ్, పిట్టల మనోహర్ ఉన్నారు.

రామడుగు, జనవరి16: వెంకట్రావుపల్లికి చెందిన మిట్ట కుమార్ ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబానికి గంగాధర మండలం మల్లాపూర్‌కు చెందిన సామాజిక సేవకుడు తూడి లచ్చయ్య ₹10వేల ఆర్థిక సాయం అందించారు. ఇక్కడ మాజీ సర్పంచ్ జవ్వాజి శేఖర్, మిట్ట మధు, భైరి శ్రీధర్, రాజశేఖర్, అజయ్, మనోహర్, మధు, కటుకం మనీష్, రాజు, శ్రీనివాస్, తిరుపతి, మల్లేశం, సాగర్, మహేందర్, అనిల్, సంతోష్, తదితరులు ఉన్నారు.

హామీలు నెరవేర్చాలి

శంకరపట్నం, జనవరి16: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బుచ్చన్న యాద వ్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో బస్టాండ్ అడ్డా ప్యాసింజర్స్ ఆటో ఓనర్స్ అండ్ డ్రైవ ర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బుచ్చన్న యాద వ్ మాట్లాడుతూ, ఆటో కార్మికులకు ఏడాదికి ₹12వేలు భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే డబుల్ బెడ్రూం ఇల్లు, కార్మికులకు 80శాతం రుణసౌకర్యం తో ఆటోలు ఇప్పించాలని, వెల్ఫేర్‌బోర్డు ఏర్పాటు చేయాలని, 55 సంవత్సరాలు నిండిన కార్మికుడికి ₹6వేల పింఛన్ ఇవ్వాలన్నారు.

కార్యవర్గం ఎన్నిక

ఈ సందర్భంగా ఫ్యాసింజర్ ఆటో యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా రెడ్డి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా కనకం మొగిలి, ప్రధాన కార్యదర్శిగా కనకం తిరుపతి, కార్యదర్శిగా దేవునూరి కుమార్, కోశాధికారిగా మంద కుమార్, ప్రచార కార్యదర్శిగా కాటం సంప త్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఇక్కడ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిట్టల సమ్మయ్య, ఏఐటీయూసీ, ఫ్యాసింజర్ ఆటో యూనియన్ మాజీ అధ్యక్ష, కార్యద ర్శులు కనకం కుమార్, రాజేందర్, నేతలు వెంకన్న, అనిల్, తిరుపతి ఉన్నారు.

డబ్బులు తిరిగి చెల్లించాలి

కలెక్టరేట్, జనవరి 16: వ్యవసాయ భూమి రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ ఎంపిక చేసుకుని, రద్దు చేసుకున్న వారి డబ్బులు తిరిగి చెల్లించాలని తెలంగాణ రైతుల ఐక్యవేదిక జిల్లా శాఖ కన్వీనర్ ఎం నారాయణరెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్లాట్ రద్దు చేసుకున్న రైతులకు ఏడాది కాలంగా డబ్బులు వాపస్ రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తహసీల్దార్ వద్దకెళ్లి అడిగితే కలెక్టరేట్‌కు వెళ్లాలని చెబుతున్నారని, అక్కడికి వెళ్తే సీసీఎల్ఏకు వెళ్లాలని సూచిస్తున్నారని విమర్శించారు. అధికారులు, కార్యాలయాల చుట్టూ తిరగలేని అనేక మంది రైతులు తమ డబ్బులపై ఆశలు వదులుకుంటున్నారని ఆవేదన చెందారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి స్లాట్ బుకింగ్ నగదు రిఫండ్ చేయాలని, లేదంటే ఆందోళనలు చేస్తామన్నారు.

పోలీస్ క్రీడల్లో విజయకేతనం ఎగురవేయాలి

రాంనగర్, జనవరి 16: రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడల్లో కరీంనగర్ జోన్ జట్లు విజయకేతనం ఎగురవేయాలని అండర్ ట్రైయినీ ఐపీఎస్ వసుంధర యాదవ్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో కరీంనగర్, సిరిసిల్ల, కామారెడ్డి, సిద్దిపేట, మెదక్ ఐదు జిల్లాల కరీంనగర్ జోన్ స్థాయి పోలీస్ జట్ల ఎంపిక పోటీలను మహిళలు, పురుషుల విభాగాల్లో నిర్వహించారు. ఈ పోటీలకు జోన్స్ స్థాయిలో 400మంది క్రీడాకారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలను అండర్ ట్రైయినీ ఐపీఎస్ ప్రారంభించి, మాట్లాడారు. కరీంనగర్లో రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఏసీపీ విజయకుమార్ ఫుట్‌బాల్ క్రీడాకారులను పరిచయం చేసుకుని, మాట్లాడారు. పోలీస్ ఉద్యోగులకు క్రీడలు ఆటవిడుపుగా ఉంటాయన్నారు. అనంతరం వ్యాయామ ఉపాధ్యాయులు పోలీస్ క్రీడాకారులకు ఖో ఖో, వాలీబాల్, కబడ్డీ, షటిల్, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్ క్రీడాంశాలలో ఎంపికలను నిర్వహించారు. పోటీల నిర్వహణలో ఆర్ఐలు కుమారస్వామి, జానీమియా, సీఐ సంతోష్, ఆర్ఎస్ఐలు రాజు, మహేశ్, రాజు, డీవై ఎస్ వో వీ శ్రీనివాస్‌గౌడ్, ఆయా జిల్లా సంఘాల ప్రధాన కార్యదర్శులు వై మహేందర్ రావు, గిన్నె లక్ష్మణ్, మల్లేశ్‌గౌడ్, క్రీడా సంఘాల ప్రతినిధులు సీహెచ్ సంపత్‌రావు, వీ సూర్యప్రకాశ్, కట్ట సంతోష్, మహమ్మద్ యూనిపాషా, డీ వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

బస్తీ దవాఖానలో 'ఆరోగ్య మహిళ'

హుజూరాబాద్ టౌన్, జనవరి 16: పట్టణంలోని మామిండ్లవాడలో బస్తీ దవాఖానలో గురువారం ఆరోగ్య మహిళ కార్యక్రమం నిర్వహించగా, మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సుశీల, ఉజ్మా నూరిన్, డిప్యూటీ డీఎంహెచ్‌వో చందు, హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్, చెల్పూర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుకర్, డాక్టర్ జరీనా, డాక్టర్ గీత, హెల్త్‌సూపర్ వైజర్ అనిత, హెచ్ఈవో విజేందర్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ సత్యం, తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ వేలం

శంకరపట్నం, జనవరి16: కొత్తగట్టు శ్రీమత్స్యగిరీంద్రస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా వర్తక, వ్యాపార నిర్వహణకు గానూ టెండర్ కమ్ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో సుధాకర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫిబ్రవరి 1నుంచి 28 వరకున్ హక్కులు పొందడానికి ఈ నెల 20న ఉదయం 11 గంటలకు నిర్వహించే టెండర్ కమ్ వేలంలో ఆసక్తి ఉన్నవారు పాల్గొన్నవచ్చని తెలిపారు.

చిట్స్ ఆక్షన్స్ (Auctions) మార్చబడినది

మా చిట్ సభ్యులకు, ఏజెంట్ మిత్రులకు తెలియజేయునది ఏమనగా, తేది. 26-1-2025 (ఆదివారం) గణతంత్ర దినోత్సవం సందర్భంగా మా బ్రాంచి నందు జరుగు ఆక్షన్‌ను తేది. 29-1-2025 బుధవారం రోజునకు మార్చబడినది. కావున సభ్యులందరూ మాతో సహకరించగలరని మనవి. - Foreman

శ్రీనిధి చిట్స్ (హైదరాబాద్) ప్రైవేట్ లిమిటెడ్

ఇ.నెం. 2-7-384, రెండవ అంతస్తు, పోలీస్ పరేడ్ గ్రౌండ్ ఎదురుగా, బస్టాండ్ రోడ్, కరీంనగర్. ఫోన్: 0878-2251999

క్యాంప్‌లు సద్వినియోగం చేసుకోవాలి

- కలెక్టర్ పమేలా సత్పతి
- సదాశివపల్లిలో ఆరోగ్య మహిళ శిబిరం సందర్శన

మానకొండూర్ రూరల్: పంచాయతీ కార్యదర్శితో మాట్లాడుతున్న కలెక్టర్ పమేలా సత్పతి

మానకొండూర్ రూరల్, జనవరి 16: వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గ్రామాలు, వార్డుల్లో ఏర్పాటు చేస్తున్న ఆరోగ్య మహిళ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని సదాశివపల్లి కూడలిలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళా క్యాంపును కలెక్టర్ సందర్శించి, క్యాంపు నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 45 రకాల వైద్య పరీక్షలను ఆరోగ్య మహిళా కార్యక్రమం ద్వారా ఉచితంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. 6 నెలల తర్వాత మళ్లీ ఉచిత వైద్య పరీక్షలు చేసుకోవాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనే కాకుండా గ్రామాలు, వార్డుల్లో కూడా క్యాంపులు నిర్వహించి వైద్య పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, ట్రెయినీ కలెక్టర్ అజయ్ యాదవ్, డీఎంహెచ్‌వో వెంకటరమణ, తహసీల్దార్ బండి రాజేశ్వరి పాల్గొన్నారు.

సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలి

మానకొండూర్ రూరల్, జనవరి16: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే నాలుగు పథకాల అమలుకు అర్హుల గుర్తింపు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని, అర్హుల జాబితాను గ్రామ పంచాయతీలు, మున్సిపాలీలో ప్రదర్శించాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. గురువారం మానకొండూర్ మండల కేంద్రంలో కలెక్టర్ పర్యటించారు. కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా సర్వేను పరిశీలించారు. రైతు భరోసా సర్వే ఏ విధంగా చేస్తున్నారని వ్యవసాయ అధికారులు, కొత్త రేషన్ కార్డుల సర్వే గురించి గ్రామ కార్యదర్శిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేయబోతున్న పథకాలకు అర్హుల ఎంపిక ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. రైతుభరోసా, ఇందిరమ్మ ఇండ్లు ఎంపిక జాబితాలను సైతం ప్రదర్శించాలన్నారు. గ్రామాల్లో వ్యవసాయానికి యోగ్యం కాని భూములను మాత్రమే రైతు భరోసా జాబితా నుంచి తొలగించాలన్నారు. ముఖ్యంగా రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఇంటికి వెళ్లి వారి కుటుంబ పరిస్థితులను పరిశీలించి అర్హులకు మాత్రమే అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. వీరి వెంట అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, ట్రైనింగ్ కలెక్టర్ అజయ్ యాదవ్, తహసీల్దార్ రాజేశ్వరి ఉన్నారు.

స్మార్ట్ సిటీ పనులు పూర్తి చేయాలి

- మేయర్ యాదగిరి సునీల్‌రావు
- నగరంలో పలు అభివృద్ధి పనులకు భూమిపూజ

కార్పొరేషన్, జనవరి 16: స్మార్ట్‌సిటీలో భాగంగా కరీంనగర్‌లో చేపడుతున్న అభివృద్ధి పనులను మార్చిలోగా పూర్తి చేయాలని నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు అధికారులకు సూచించారు. గురువారం నగరంలోని 13వ డివిజన్‌లో ₹35.75లక్షలతో సీసీ రోడ్డు పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, స్మార్ట్‌సిటీ ప్రాజెక్టులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సౌజన్యంతో సమాన వాటా కింద దాదాపు రూ.వెయ్యి కోట్లు స్మార్ట్ సిటీకి కేటాయించగా, ఇందులో రూ.930కోట్లతో వివిధ ప్రాజెక్టు పనులను చేపట్టామని తెలిపారు. ఇందులో సరిసమాన వాటా కింద విడుదల చేసిన ₹796 కోట్ల ప్రాజెక్టు పనులు పూర్తి చేసి, బిల్లులు కూడా చెల్లించామని, మిగతా ₹130కోట్ల పనులు చివరి దశలో ఉన్నాయని తెలిపారు. వాటిని మార్చిలోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. స్మార్ట్‌సిటీ ప్రాజెక్టుల మొత్తం నిధుల నుంచి ₹70కోట్ల అడ్మినిస్ట్రేషన్ మెయింటనెన్స్ కోసం కేటాయించినట్లు తెలిపారు. స్మార్ట్ సిటీకి సంబంధించి ఇటీవల కేంద్ర ప్రభుత్వం ₹30కోట్లు రాష్ట్ర ప్రభుత్వానికి పంపిందని, రాష్ట్ర ప్రభుత్వం వాటా మరో ₹30కోట్ల కలిసి నిధులు విడుదల చేయాల్సి ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొత్తం ₹60కోట్లు విడుదల చేయాలన్నారు. నగరంలోని మల్టీపర్పస్ పార్క్, అంబేద్కర్ స్టేడియంలోని స్పోర్ట్స్ కమర్షియల్ కాంప్లెక్స్, ఈ క్లాస్ రూంలు, ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణ పనులు, హౌసింగ్ బోర్డు రిజర్వాయర్ పరిధిలో ప్రయోగాత్మకంగా పూర్తి చేసిన 24గంటల మంచినీటి సరఫరా ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చి ఈ నెల 24న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ మంత్రుల చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేస్తామన్నారు. నగరంలో సీఎం అస్యూరెన్స్ నిధులు ₹347 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టగా, 25శాతం పనులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సీఎం అస్యూరెన్స్‌కు సంబంధించిన దాదాపు ₹70కోట్లు విడుదల చేయాల్సి ఉందన్నారు. విలీన గ్రామాల్లోని డివిజన్లలో సమస్యల పరిష్కారం కోసం డివిజన్‌కు ₹50కోట్లు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. దశల వారీగా అభివృద్ధి పనులు పూర్తి చేసి, ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ, డీఈ ఓం ప్రకాశ్, ఏఈ గట్టుస్వామి, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రవణ్, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మేయర్ సునీల్‌రావు

బ్రహ్మోత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

కమాన్‌చౌరస్తా, జనవరి 16: జిల్లా కేంద్రంలోని మార్కెట్ రోడ్డు నిర్వహించే వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. శ్రీలక్ష్మీ, పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 3నుంచి 10వ తేదీ వరకు నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో దేవాదాయశాఖ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు ప్రపుల్ దేశాయ్, లక్ష్మీకిరణ్, నగరపాలిక కమిషనర్ ఛాహత్ బాజ్‌పేయ్, ట్రెయినీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఇన్‌చార్జి డీఆర్వో పవన్ కుమార్, ఆర్డీవో మహేశ్వర్, డీఎంహెచ్‌వో వెంకటరమణ, దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ పాల్గొన్నారు.

లబ్ధిదారులను ప్రకటించాలి

కరీంనగర్ రూరల్, జనవరి 16: దుర్శేడ్‌లో రేషన్‌కార్డుల లబ్ధిదారుల ఎంపిక కోసం నిర్వహిస్తున్న సర్వేను కరీంనగర్ ఆర్డీవో కే మహేశ్వర్ గురువారం పరిశీలించారు. కుటుంబ వివరాలు, ఆదాయ వ్యయం, కుటుంబంలో ఉద్యోగి, రిటైర్డ్ ఉద్యోగుల వివరాలు సేకరించాలని సూచించారు. నాలుగు రోజులలో సర్వే పూర్తి చేయాలని సూచించారు. ఇక్కడ తహసీల్దార్ రాజు, ఎంపీడీవో సంజీవరావు, ఎంపీవో జగన్మోహన్‌రెడ్డి, ఆర్ఐలు, కార్యదర్శులు, తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ పథకాలు కాపీ..

కలెక్టరేట్, జనవరి 16: చేనేత కార్మికుల కోసం బీఆర్ఎస్ హయాంలోనే పథకాలు ప్రవేశపెట్టారని.. వాటిని కాంగ్రెస్ కాపీ కొట్టి.. కొత్త పథకాలుగా ప్రకటించిందని తెలంగాణ నేత కార్మికుల సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ కొక్కుల విజయ్‌కుమార్ ఆరోపించారు. గురువారం నగరంలోని కొత్తయాస్వాడలో గల ఆ సంఘం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన మొదటి సర్వసభ్య సమావేశంలో విజయ్‌కుమార్ పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం నేత కార్మికుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తుందనే ఆశతో ఉంటే.. పాత పథకాలకే కొత్త పేర్లు పెట్టి చేతులు దులుపుకొందని విమర్శించారు. ఎన్నో ఆశలతో ఏడాది కాలంగా ఎదురు చూస్తుంటే నేత కార్మికుల నెత్తిపై సీఎం రేవంత్‌రెడ్డి నీళ్లు చల్లాడని మండిపడ్డారు. ఆత్మహత్యలతో కునారిల్లుతున్న నేతన్నల కుటుంబాలను ఆదుకునేందుకు తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి.. వాటిని విజయవంతంగా అమలు చేశారని గుర్తు చేశారు. చేనేత రంగాన్ని ఆదుకునేందుకు నేతన్నకు చేయూత పథకాన్ని 2020–21లో పునఃప్రారంభించి, త్రిఫ్ట్ పథకం ద్వారా చేనేత రంగానికి పూర్వవైభవం తెచ్చేందుకు కృషి చేశారని కొనియాడారు. చేనేత మిత్ర, నేతన్న బీమా, చేనేత కార్మికులకు రుణమాఫీ, త్రిఫ్ట్, పావలావడ్డీ, క్యాష్ క్రెడిట్ వంటి పథకాలను నేత కార్మికుల ముంగిటకు తెచ్చి.. వారి కుటుంబాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం వెలుగులు నింపిందన్నారు. అనంతరం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చింతకింది లక్ష్మీనారాయణ, కార్యదర్శిగా వేముల మల్లికార్జున్, కోశాధికారిగా మోర రఘుపతిని ఏకగ్రీవంగా ప్రకటించారు.

రేడియం స్టిక్కర్లు వేసుకోవాలి

తిమ్మాపూర్, జనవరి16: వాహనదారులు తప్పనిసరిగా వాహనాలకు వెనుక, పక్కకు రేడియం స్టిక్కర్లు అంటించుకోవాలని డీటీవో శ్రీకాంత్ చక్రవర్తి సూచించారు. గురువారం రేణికుంట టోల్ ప్లాజా వద్ద వాహనాల తనిఖీ చేశారు. స్టిక్కర్లు లేని వాహనాలకు స్టిక్కర్లు అంటించి అవగాహన కల్పించారు. రేడియం రిఫ్లెక్స్‌తో ప్రమాదాలను అరికట్టవచ్చని చెప్పారు. ఇక్కడ ఎంవీఐ రవికుమార్, ఏఎంవీఐ ప్రవంతి, హరితయాదవ్, సిబ్బంది ఉన్నారు.

నిబంధనలు పాటించాలి

శంకరపట్నం, జనవరి16: వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు నిబంధనలు పాటించాలని కేశవపట్నం ఎస్ఐ కొత్తపల్లి రవి సూచించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా సోమవారం మండల కేంద్రంలో ఆటో డ్రైవర్లు, యువకులు, వాహనదారులకు రోడ్డు భద్రతా, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు.

మైనార్టీలకు ఉచిత శిక్షణ

కలెక్టరేట్, జనవరి 16: పోటీ పరీక్షలకు హాజరయ్యే జిల్లాలోని మైనార్టీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందించనున్నట్లు జిల్లా మైనార్టీస్ సంక్షేమాధికారి పీ పవన్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రూప్ –1, 2, 3, 4, డీఎస్సీ, ఎస్సైస్సీ, ఆర్ఆర్‌బీ, పలు బ్యాంకింగ్ పరీక్షలకు సిద్ధమవుతున్న వారికి నాలుగు నెలల ఫౌండేషన్ కోర్సు ఉచితంగా అందించనున్నట్లు పేర్కొన్నారు. ఔత్సాహిక అభ్యర్థులు ఫిబ్రవరి 15లోగా దరఖాస్తులను వెబ్‌సైట్ (httpg\\forms.gle\R7Z9WtqJygi1At9C7) అప్‌లోడ్ చేయాలని సూచించారు. హార్డ్‌కాపీలను కలెక్టరేట్‌లోని జిల్లా మైనార్టీస్ సంక్షేమ శాఖ కార్యాలయంలో అందించాలని, వివరాల కోసం నంబర్ (0878–2957085)ను సంప్రదించాలని సూచించారు.

కల్యాణలక్ష్మి నిరుపేద తల్లిదండ్రులకు వరం

క్రీడాకారులతో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

శంకరపట్నం, జనవరి16: కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు నిరుపేద తల్లిదండ్రులకు వరమని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో 19 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. సమావేశంలో తహసీల్దార్ భాస్కర్, ఏవో వెంకటేశ్, ఏఎంసీ వైస్ చైర్మన్ తిరుపతి, ఆలయ చైర్మన్ మల్లారెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బసవయ్య, ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి, బండారి తిరుపతి, హిసామొద్దీన్ పాల్గొన్నారు.

క్రీడాకారులకు అండగా ఉంటాం

ప్రతిభ గల క్రీడాకారులకు తాను అండగా నిలబడతానని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. గురువారం కేశవపట్నం జడ్పీ ఉన్నత పాఠశాలలో మాజీ ఎంపీటీసీ బొంగోని తిరుపతిగౌడ్ తన తండ్రి జ్ఞాపకార్థం స్మారక క్రికెట్ టోర్నీ నిర్వహించగా, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఇక్కడ మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బసవయ్య, సీనియర్ క్రీడాకారులు ఉన్నారు.

ఘనంగా ఫిజికల్ ఫిట్‌నెస్ డే

వీణవంక, జనవరి 16: మల్లారెడ్డిపల్లిలో స్వామి వివేకానంద జయంతి వీక్లీ సెలబ్రేషన్స్‌లో భాగంగా నెహ్రూ యువ కేంద్రం కరీంనగర్ వారి యవ చైతన్య ఫ్రెండ్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఫిజికల్